

# జో అచ్యుతానంద

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య

www.aradhanam.org

జో అచ్యుతానంద జోజో ముకుందా
రావె పరమానంద రామ గోవిందా
జోజో జోజో

నందునింటను జేరి నయముమీరంగా
చంద్రవదనలు నీకు సేవచేయంగా
అందముగ వారింఢ్ల ఆడుచుండంగా
మందలకు దొంగ మా ముద్దురంగా
జోజో జోజో

అంగజునిగన్న మాయన్నయిటు రారా
బంగారు గిన్నెలో పాలుపోసేరా
దొంగ నీవని సతులు పొంగుచున్నారా
ముంగిటానాడరా మొహనాకారా
జోజో జోజో

గోవర్ధనంబెల్ల గొడుగుగాగ పట్టి
 కావరమ్మున నున్న కంసు పడగొట్టి
నీవు మధురాపురము నేల చేబట్టి
 రీవితో నేలిన దేవకీ పట్టి
జోజో జోజో

అంగుగా తాళ్ళపాకనయ్య చాలా
 శృంగార రచనగా చెప్పె నీ జోల
సంగతిగ సకల సంపదలు నీవేలా
 మంగళము తిరుపట్ల మదనగోపాలా
జోజో జోజో

**నమో వేంకటేశా నమో తిరుమలేశా**